విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 14, మే 2024

ఓటు వేసిన సీపీఐ అభ్యర్థి జాఫర్

పోలింగ్ కేంద్రాల్లో విస్తృతంగా పర్యటించిన సీపీఐ అభ్యర్థి...

ఓటర్లను ఒత్తిడికి గురి చేస్తున్న వైసీపీ అభ్యర్థి....

ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం..

సీపీఐ అనంత అర్బన్ అభ్యర్థి జాఫర్

ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రంలోకి వెళ్లిన జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం: ఇండియా కూటమి అనంతపురం సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి సి.జాఫర్ తమ కుటుంబ సభ్యులతో ఉదయాన్నే స్థానిక గుత్తి రోడ్డులో ఉన్న కల్పనా జోషి కాలనీలో సోమవారం లక్ష్మీ సినర్జీ పాఠశాలలో తమ ఓటును వినియోగించుకున్నారు. అనంతరం పలు ఎన్నికల కేంద్రాల్లో పర్యటించి అక్కడ ఉన్న పోలింగ్ కేంద్రంలో ఎంపీ, ఎమ్మెల్యే ఇంగ్లీషులో రాయాల్సి ఉండాలని తద్వారా ఓటర్ల అర్థం చేసుకోవడానికి వీలుగా ఉంటుందని అధికారుల దృష్టికి తీసుకొని వచ్చి అప్పటికప్పుడు ఇంగ్లీష్‌లో ఎంపీ ఎమ్మెల్యే అని రాయించారు. ఈ సందర్భంగా అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నప్పటికీ కొన్ని కేంద్రాలలో పైకప్పు అభ్యర్థులు, జడ్పీ అభ్యర్థులు తమ తమ నాయకులతో కార్యకర్తలతో పోలింగ్ బూతులకు వచ్చి బహిరంగంగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని చెప్పడం చూస్తుంటే ఒక విధంగా ఓటర్లను ఒత్తిడికి గురిచేస్తున్నట్లు అనిపించింది అన్నారు. ఎన్నికల కేంద్రాల్లో నిర్వహిస్తున్న అధికారులు, పోలీస్ యంత్రాంగం ఏమాత్రం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయంపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. వారితో పాటు మైనారిటీ సిపిఐ నగర ప్రధాన కార్యదర్శి ఖాజా హుస్సేన్ పాల్గొన్నారు.

స్వల్ప ఘటనలు మినహా ఉరవకొండలో పోలింగ్ ప్రశాంతం

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ నియోజకవర్గం లో స్వల్ప సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో క్యూలైన్లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉరవకొండ మండలం వై.రాపురం గ్రామంలో స్వల్ప సంఘటన వల్ల కొద్దిసేపు పోలింగ్ ఆగిపోయింది ఈ సంఘటన తెలుసుకున్న వైసీపీ అభ్యర్థి వై విశ్వేశ్వర్ రెడ్డి టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ్ ఇద్దరు కూడా గ్రామానికి చేరుకొని జరిగిన సంఘటనపై తెలుసుకున్నారు. అనంతరం పోలీసులు శాంతింప చేసి ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు. దీనితోపాటు ఉరవ కొండలో కూడా వైసీపీ, టీడీపీ ఇరువర్గాలు అక్కడక్కడ స్వల్ప ఘర్షణకు దిగారు. కొన్ని పోలింగ్ బూత్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు ఈవీఎంల వద్దకు వెళ్లిన ఓటర్లకు వెలుతురు లేకపోవడం వల్ల అనేకమంది ఇబ్బందులకు గురయ్యారు. ఉరవ కొండ మండలం పెద్ద కౌకుంట్ల గ్రామంలో టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైసీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వర్ రెడ్డి రాకెట్ల గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు, అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై.మధుసూదన్ రెడ్డి కూడా రాకెట్ల గ్రామంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి మధుసూదన్ రెడ్డి

ఓటు హక్కు వినియోగించుకున్న వైసిపి అభ్యర్థి వై విశ్వేశ్వర్ రెడ్డి

ఓటు వేసిన టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ్ ...

తీవ్ర ఉద్రిక్తత నడుమ ముగిసిన ఎన్నికలు

- తాడిపత్రిలో కవ్వింపులకు పాల్పడిన వైసీపీ శ్రేణులు..
- రాళ్లు రువ్వుకున్న ఎమ్మెల్యే అభ్యర్థులు కేతిరెడ్డి, అస్మిత్‌రెడ్డి
- రాప్తాడు, కళ్యాణదుర్గం, ఉరవకొండలో చెదురు, ముదురు ఘటనలు...

తాడిపత్రిలో వైసీపీ, టీడీపీ రాళ్లతో దాడి చేసుకున్న ప్రాంతం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా సోమవారం తాడిపత్రిలో టీడీపీ

వైసిపి రాళ్ల దాడిలో గాయపడ్డ టీడీపీ కార్యకర్త

తాడిపత్రి లో జరిగిన విధ్వంస సంఘటన గురించి డి ఎస్ పితో చర్చిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జే. సి. అస్మిత్ రెడ్డి

ఏజెంట్లు, విధులు నిర్వహిస్తున్న పోలీసులపై వైసీపీ శ్రేణులు దాడులకు తెగబడ్డారు. పోలీసుల సమక్షంలో తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి వీరంగము చేయడంతో పోలీసులు చెదరగొట్టడంతో ప్రశాంత వాతావరణం నెలకొంది. అనంతపురం నుండి ఎస్పీ అమిత్ బర్దర్ తాడపత్రికి చేరుకొని శాంతి భద్రతలను సమీక్షిం చారు. వైసిపి రాళ్లదాడుల్లో టిడిపి, పోలీసులు గాయపడ్డారు. ఘటనా స్థలానికి టిడిపి అభ్యర్థి జెసి అస్మిత్ రెడ్డితో పాటు జెసి ప్రభాకర్ రెడ్డి చేరుకొని ఓటర్లకు ధైర్యం చెప్పి ఓటింగ్‌కు రావాలని కోరారు. ఈ సందర్భంగా జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీకి ఓటమి భయం మొదలైందని, ఓటింగ్ శాతం పెరగడంతో వారిలో భయాందోళన మొదలైంది అన్నారు. అదేవిధంగా ఉరవకొండ నియోజకవర్గంలో వై. రాంపురం గ్రామంలో దొంగ ఓటును అడ్డుకోవడంతో టిడిపి, వైసిపి ఏజెంట్లు, కార్యకర్తల మధ్య స్వల్ప ఉద్రిక్తత జరగడంతో కొంతసేపు పోలింగ్ ఆపివేయడం జరిగింది. సంఘటన స్థలానికి టిడిపి, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులు పయ్యావుల కేశవ్, విశ్వేశ్వర్‌రెడ్డి ఇద్దరు చేరుకోవడంతో పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువురిని అక్కడి నుండి పంపి పోలింగ్ ను జరపడంతో ప్రశాంత వాతావరణ నెలకొంది. అనంతపురం మండలం రాచానపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రానికి వైసీపీ అభ్యర్థి ప్రకాష్ రెడ్డి వదిన నయనతార రెడ్డి ఏకంగా పోలింగ్ బూత్ లోకి తన అనుచరులతో పోయేలా ప్రయత్నించగా టిడిపి ఏజెంట్లు, కార్యకర్తలు ప్రతిఘటించగా వైసీపీ కార్యకర్తలు రాళ్లదారులకు దిగడంతో అదే స్థాయిలో టిడిపి కార్యకర్తలు రాళ్ళ దాడులకు దిగడంతో రాచానపల్లిలో కొంత ఉద్రిక్తత ఏర్పడడంతో వెంటనే పోలీసు బలగాలు చేరుకొని బెదరగొట్ట డంతో సద్దుమణిగింది. కళ్యాణదుర్గం నియోజకవర్గం లో ఎమ్మెల్యే అభ్యర్థి ఏజెంట్ పోలింగ్ కేంద్రంలో చేరుకోగానే వైసీపీ కార్యకర్తలు రాళ్ల దాడికి తెగబడ్డారు. వెంటనే టిడిపి కార్యకర్తలు ఎదురు దాడి చేయడంతో మరింత రెచ్చిపోయిన వైసీపీ కార్యకర్తలు టిడిపి అభ్యర్థి ఎన్నికల పరిశీలకుడు ధర్మతేజ కారు అద్దాలు ధ్వంసం చేయడంతో పాటు రాళ్ల దాడి చేశారు. ఇరు వర్గాలపై పోలీసులు లాఠీచారి చేసి చదరగొట్టారు. జిల్లాలో పలుచోట్ల వైసిపి కార్యకర్తలు పోలింగ్ బూతుల్లోకి చొరబడ దానికి ప్రయత్నించారని తెలుగుదేశం నాయకులు ఆరోపిం చారు. ఓటమి భయంతో భయభ్రాంతులకు గురి చేయడం జరిగిందన్నారు. కానీ కొన్నిచోట్ల అధికారులను, పోలీసులను లోపర్చుకోవడానికి ప్రయత్నించారని సాధ్యం కాకపోవడంతో టిడిపి ఏజెంట్లపై దాడులు చేశారని టీడీపీ నాయకులు ఆరోపించారు.

తాడిపత్రిలో ఉద్రిక్తత

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని ఓం శాంతి నగర్ 9వ వార్డులో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి, టీడీపీ అభ్యర్థి జెసి.అస్మిత్ రెడ్డిలు ఒకరిపై ఒకరు రాళ్ల దాడి చేసుకున్న సంఘటన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలింగ్ సందర్భంగా జేసి అస్మిత్‌రెడ్డి 9వ వార్డు పోలింగ్ బూత్ వద్దకు వచ్చి వెళ్తున్న సందర్భం లో ఓంశాంతి నగర్ వద్ద ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎదురుపడి ఒకరిపై ఒకరు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసుకొని రాళ్ల దాడికి దిగారు. ఈ రాళ్ల దాడిలో స్పెషల్ పార్టీ కానిస్టేబుల్‌కు గాయాలయ్యాయి. అలాగే ఇరు పార్టీల అనుచరులకు చిన్నపాటి గాయాలైనట్లు సమాచారం. ఈ సమాచారం తెలుసుకున్న ఎస్పీ అమిత్ బర్దర్ అడిషనల్ ఎస్పీ రామకృష్ణ ఘర్షణను అణచివేసి ఇరు వర్గాలను చదరగొట్టి తొమ్మిదవ వార్డు పోలింగ్ బూత్‌లో ప్రజలు ఓటు సద్వినియోగం చేసుకోవడానికి ప్రశాంత వాతావరణం నెలకొల్పారు. ఈ దాడిలో ఎమ్మెల్యేవి మూడు వాహనాలు, తెలుగుదేశం అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి వర్గానివి రెండు వాహనాలు ధ్వంసమైనట్లు సమాచారం. అంతేకాకుండా మండలంలోని బోడాయ పల్లి గ్రామంలో టిడిపి కార్యకర్త కృష్ణమూర్తిపై వైసిపి నాయకులు దాడి చేశారు. ఈ దాడిలో కృష్ణమూర్తికి తలకు గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా పోలింగ్ బూత్లలో కొన్నిచోట ఘర్షణ వాతావరణం తప్ప మిగతా పోలింగ్ బూత్‌లలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే కాపు

విశాలాంధ్ర-రాయదుర్గం: అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా రాయదుర్గం పట్టణంలోని రాధాకృష్ణ మున్సిపల్ హై స్కూల్ 184వ బూత్ లో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కాపు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు అనే ఆయుధంతో సరైన నాయుకుడిని ఎన్నోకోవాలని, ఓటు హక్కుతో సరైన పాలనకు శ్రీకారం చుట్టాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. స్వేచ్ఛ యుత వాతావరణంలో ఓటు వేయాలని కోరారు. కాపు వెంట అయన సతీమణి కాపు భారతి, కూతురు డా.స్రవంతిరెడ్డి, తన యుడు కాపు ప్రవీణ్, కోడలు అలేఖ్య రెడ్డి తమ ఓటు వేశారు.

బందోబస్తు సమీక్షించిన డీఎస్పీలు

విశాలాంధ్ర-అనంతపురం: ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశా లతో జిల్లాలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తును డీఎస్పీలు సమీక్షించారు. అనంతపురం రూరల్ డీఎస్పీ రాప్తాడు మండలం ఎం.బండమీదపల్లి, యర్రగుంట, గొందిరెడ్డిపల్లి పోలింగ్ కేంద్రా లను... గుంతకల్లు డీఎస్పీ జి.విజయభాస్కర్ రెడ్డి కసాపురం పోలీసుస్టేషన్ పరిధిలోని ర్వేపల్లి రాధాకృష్ణ హైస్కూలు పోలింగ్ కేంద్రానికి వేర్వేరుగా వెళ్లారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు చేపట్టిన బందోబస్తు, ఓటర్ల క్యూ నిర్వహణ, 100 మీటర్లు, 200 మీటర్ల పరిధులను, తీసుకున్న చర్యలను సమీక్షించారు.

ఉదయం 5:30 గంటలకే బందోబస్తు విధుల్లో పోలీసులు

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు చేపట్టారు. ఉదయం 5:30 గంటలకే హాజరై విధుల్లో నిమగ్నమయ్యారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం 100 మీటర్లు, 200 మీటర్ల పరిధిని సూచించే లైన్లు వేయించారు.

శింగనమలలో అంతా ప్రశాంతం

విశాలాంధ్ర-శింగనమల : శింగనమల నియోజకవర్గం వ్యాప్తంగా పుట్లూరు, ఎల్లనూరు,నార్పల, బుక్కరాయసముద్రం, గార్లదిన్నె,శింగనమల మండలాలలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యం లో ఎక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా ప్రశాంతంగా జరిగాయి. కొన్ని ప్రాంతాల్లో ఈవీఎంల మొరాయింపులతో సాయంకాలం వరకు ఓటర్లు క్యూ లైన్‌లలో బారులు తీరారు. ఓటు వేసేందుకు ప్రజలు ఉత్సాహంగా ముందుకు వచ్చారు. ఎన్నికల రోజు సోమవారం ప్రజలపై ప్రకృతి కూడా కరుణించి చల్లదనంతో ఓటర్లు క్యూ లైన్‌లో ఓపికగా నిలబడి, ఓటును వినియోగించుకున్నారు, నియోజకవర్గ వ్యాప్తంగా 293 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరిగింది.. సాయంకాలం 6 గంటలకు పోలింగ్ సమయం పూర్తి అయిన కూడా నియోజకవర్గ వ్యాప్తంగా ఇంకా 11 పోలీస్ స్టేషన్లలో క్యూ లైన్‌లలో ఓటర్లు బారులు తీరారు. ఎంత సమయమైనా క్యూలైన్లో ఉన్నవారికి ఓట్లు వేసేం దుకు వీలు కల్పిస్తామని శింగనమల నియోజకవర్గం ఎన్నికల రిట ర్నింగ్ అధికారి వెన్నెల శ్రీను తెలిపారు.

విజయం మాదే -మాజీ మంత్రి పరిటాల సునీత ధీమా

విశాలాంధ్ర-రాప్తాడు: నియోజకవర్గ ఓటర్లలో కచ్చితంగా చైతన్యం ఉట్టిపడిందని.. ఈసారి వారు మార్పు కోరుకున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఆమె సోమవారం ఉదయం నసనకోటలో ధర్మవరం ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ తో పాటు ఇతర కుటుంబ సభ్యులంతా క్యూలైన్లలో నిలబడి ఓటు వేశారు. అనంతరం ఆమె నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తూ పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. ఉదయం కొన్నిచోట్ల పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించడంపై వెంటనే జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే మరికొన్ని చోట్ల సమస్యలపై కూడా ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తోపుదుర్తి, మేడాపురం, నామాల, మద్దలచెరువు, నెమలివరం తదితర గ్రామాల్లో వైసిపి నాయకులు అరాచకాలకు పాల్పడ్డారన్నారు. తనకు ఈ విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లానన్నారు. చాలా చోట్ల పోలింగ్ నెమ్మదిగా సాగిందని... దీంతో ఆరు గంటల తర్వాత కూడా క్యూ లైన్ లలో భారీగా జనం కనిపించారన్నారు. రాప్తాడు మండలం, బండమీదపల్లి గ్రామంలో ఈవీఎంలు సరిగా పనిచేయక క్యూలైన్లలో ఉన్న ఓటర్ల పరిస్థితిని పరిశీలించి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముందుగా మహిళలకు అవకాశం కల్పించి వారు తొందరగా ఓటు హక్కు వినియోగించుకొనేలా కోరమన్నారు. మొదటి నుంచి వైసీపీ నాయకులు అరాచకాలకు పాల్పడుతూ వస్తున్నారని... చివరకు పోలింగ్ రోజు కూడా వారి ఆగడాలు ఆగలేదన్నారు. అయినప్పటికీ ప్రజలు ఒక స్పష్టమైన నిర్ణయంతో ఓటు వేశారని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలందరికీ ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

రాప్తాడులో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతం

-సాయంత్రం 6 గంటలకు 75.23 శాతం పోలింగ్

-తమదే గెలుపంటున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు

విశాలాంధ్ర-రాప్తాడు: నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు సైలెంట్‌గా జరిగాయి. ఓటు హక్కు ఉన్న ఓటర్లు ఉదయాన్నే పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు వేయడానికి క్యూలైన్లో భారీగా బారులుదీరారు. ఓటు ఎవరికి వేస్తున్నాం అనేది కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కేంద్ర బలగాలతో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాజీ మంత్రి పరిటాల సునీత వారి స్వగ్రామాలు ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం నియోజకవర్గంలోని పలుచోట్ల పోలింగ్ కేంద్రాలకు తిరుగుతూ ఓటింగ్ సరళిని పరిశీలించారు. అనంతపురం రూరల్, ఆత్మకూరు, రాప్తాడు, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి, రాప్తాడు

మండలాల వ్యాప్తంగా మొత్తం 2,50,571 మంది ఓట్లు ఉండగా 281పోలింగ్ బూతుల్లో ఇంకా 22 బూతుల్లో ఓటర్లు ఓటు వేసేందుకు వేచి ఉన్నారు. పోలింగ్ పూర్తయ్యే సమయానికి రాత్రి 10 గంటల వరకు సమయం అధికార వర్గాలు తెలిపాయి. సాయంత్రం 6 గంటల వరకు 188499 ఓట్లు పోల్ కాగా 75.23 శాతం పోలింగ్ నమోదయింది. జనరల్ అబ్జర్వర్ దీపక్ రామచంద్ర పలు పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేశారు. గెలుపు తమదేనంటూ ఎవరికివారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే బ్యాలెట్ బాక్సుల్లో వారి విజయం నిక్షిప్తమైంది. ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు తమను గెలిపిస్తాయని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, అధికార పార్టీపై వ్యతిరేకత ఉండటంతో ఓటర్లు తమ వైపే ఉన్నారని విజయం ఖాయమైందని పరిటాల సునీత ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే వచ్చే నెల నాలుగవ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపులో విజయం ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

గెలుపు వైసీపీదే ..

-ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర-రాప్తాడు : సార్వత్రిక సమరంలో భాగంగా సోమవారం జరిగిన ఎన్నికల్లో గెలుపు తనదేనని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో జరుగు తున్న పోలింగ్ సరళిని ఎమ్మెల్యే పరిశీలించారు. అయన మాట్లాడుతూ గ్రామాల్లో పోలింగ్ సరళి భారీగా కనిపించిందని..మహిళా ఓటర్లు బారులు దీరడం చూస్తే విజయం ఖాయమనిపిస్తోందన్నారు. నియోజక వర్గంలో 65 శాతం మహిళలు వైసిపి వైపే ఉన్నారని, ఆ ఓటు శాతం అంతా తనకే దక్కుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రశాంత ఎన్నికలు జరగడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు.

రాయదుర్గం నియోజకవర్గంలో 65.30 శాతం పోలింగ్

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: సోమవారం జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గం మొత్తం మీద సాయంకాలం 5గంటలకు వరకు జరిగిన పోలింగ్‌లో 65.30 శాతం నమోదైనట్లు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. నియోజకవర్గం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు తన కుటుంబంతో సహా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తన కుటుంబంతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పోలింగ్ బూత్‌ల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

నడవలేక ఇబ్బందిపడుతున్న వృద్ధులకు పోలీసులు సాయం

విశాలాంధ్ర-అనంతపురం: నడవడానికి ఇబ్బందిపడుతూ ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రానికి వాకర్ ద్వారా వచ్చిన వయో వృద్ధుడికి పోలీసులు సహాయపడ్డారు. తాడిపత్రి మండలం వీరాపురం పోలింగు కేంద్రానికి ఓటు వేసేందుకు ఓ వృద్ధుడికి సి.ఐ లక్ష్మీకాంతరెడ్డి మరియు పోలీసులు తోడ్పడ్డారు. వయో భారం వల్ల నడవలేని స్థితిలో వాకర్ పట్టుకుని ఓటు వేసేందుకు పోలింగు కేంద్రానికీ ఆ వృద్ధుడు వచ్చాడు. ఇది గమనించిన సి.ఐ వృద్ధుడిని ఓటు వేసిన అనంతరం కానిస్టేబుల్ ను పంపి సురక్షితంగా ఇంటికి చేర్చారు.

మానవత్వం చాటుకున్న పోలీస్

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల మండలం సలకం చెరువు గ్రామం పోలింగ్ కేంద్రంలో నడవలేని స్థితిలో ఓటు వేసేందుకు ఆటోలో వచ్చిన మహిళను చూసిన అక్కడే బందోబస్తు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ తన చేతులపై వృద్ధురాలిని మోసుకెళ్లి రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలీస్ కానిస్టేబుల్ సహాయపడ్డాడు, ఓటు వేసేందుకు క్యూ లైన్లో ఉన్న ఓటర్లు కానిస్టేబుల్ను ప్రశంసల వర్షం కురిపించారు.

బీజేపీ, టీడీపీ నాయకులపై డీఎస్పీ లాఠీఛార్జి

సత్య కుమార్‌యాదవ్ తీవ్ర ఖండన

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 27 వార్డులో సోమవారం సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో డీఎస్పి శ్రీనివాసులు టీడీపీ, బీజేపీ నాయకులపై తీవ్రంగా లాఠీ చేయడం దారుణమని టీడీపీ, బీజేపీ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదట్లో స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పోలింగ్ బూత్ లో వచ్చినప్పుడు దాదాపు 20 మంది వారి వెంట పోలింగ్ బూత్‌లో వెళ్లడం జరిగిందని, అప్పుడు డీఎస్పి శ్రీనివాసులు అక్కడే ఉన్నా కూడా ఏమాత్రం మాట్లాడలేదని, తదుపరి ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ ఇక్కడికి రాగా వారి వెంట తాము అతి కొద్ది మంది పోలింగ్ బూత్‌కు వెళ్లడం జరిగిందని, వారి వెళ్లిన తర్వాత దాదాపు పది మంది పైన డిఎస్పి శ్రీనివాసులు అతి దారుణంగా లాఠీచార్జి చేయడం జరిగిందని తెలిపారు. తాము ఫ్రెండ్లీ గాని వైసీపీ, టీడీపీ ఏజెంట్లు ఉన్నామని, వారు ఎందుకు మాపై దాడి చేశారో మాకు అర్థం కాలేదని, ఉద్దేశపూర్వకంగా మాపైన దాడి చేయడం జరిగిందని, వారి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం చేయాలని కోరారు.

జిల్లా వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతం

సాయంత్రం ఏడున్నర గంటలకు 74.70 శాతం పోలింగ్

విశాలాంధ్ర-పుట్టపర్తి: సత్యసాయి జిల్లాలో చెదురు ముదురు సంఘటనలు మినహా ఎన్నికలు ముగిశాయి. సోమవారం ఉదయం ఏడు గంటల నుంచి పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు ముగిసింది. ఉదయం 12 గంటల వరకు మందకొడిగా పోలింగ్ కొనసాగింది. మధ్యాహ్నం ఒంటిగంటకు 38.57 శాతం శాతం పోలింగ్ జరగగా, ఎన్నికలు ముగిసే సమయానికి జిల్లా వ్యాప్తంగా 74.70 శాతం పోలింగ్ జరిగింది. సాయంత్రం నాలుగు గంటల తర్వాత పోలింగ్ శాతం పుంజుకుంది. చాలామంది ఎండలకు తట్టుకోలేక సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. దీంతో పోలింగ్ కేంద్రాలు రద్దీగా మారాయి. పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుతో పాటు ఎస్పీ మాధవరెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. వీరు కాక ఎన్నికల పరిశీలకులు నియోజకవర్గ కేంద్రాలను ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఆయా నియోజకవర్గాల అభ్యర్థులు కూడా పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఉదయం 11 గంటలకు అత్యధికంగా మడకశిర నియోజకవర్గంలో అత్యధిక శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే హిందూపురం నియోజకవర్గంలో కూడా గణనీయంగా ఓటింగ్ శాతం జరిగింది. పుట్టపర్తి నియోజకవర్గం లో 11 గంటలకు కేవలం 11 శాతం మాత్రమే ఓటింగ్ జరిగింది. ధర్మవరం నియోజకవర్గంలో 11 గంటలకు 13.51 శాతం పోలింగ్ జరిగింది. అలాగే హిందూపురం పార్లమెంటు నియోజకవర్గంలో 11 గంటలకు 21.39 శాతం పోలింగ్ జరిగింది. సాయంత్రం ఐదు గంటలకు అన్ని నియోజకవర్గాల్లోనూ గణనీయంగా పోలింగ్ శాతం పెరిగింది. సాయంత్రం 5 గంటలకు రాప్తాడు నియోజకవర్గం 68. 28 శాతం పోలింగ్ జరిగింది. హిందూపురం 67. 22 శాతం పోలింగ్ జరిగింది. పెనుగొండ 72 39 శాతం పుట్టపర్తి 72.33 శాతం ధర్మవరం 72.25 శాతం కదిరి 67.92% పోలింగ్ జరిగింది. మొత్తం మీద జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ముగిసే సమయానికి74.70శాతం పోలింగ్ జరిగింది. రాత్రి 7:30 గంటలకు అందిన సమాచారం మేరకు జిల్లా వ్యాప్తంగా 74.70 శాతం పోలింగ్ జరిగింది.

పోలింగ్‌లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం శుభదాయకం..

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రంగనాథ నారాయణ

విశాలాంధ్ర-ధర్మవరం: ఎన్నికల్లో మహిళలు అధిక సంఖ్యలో తమ ఓట్లను సద్వినియోగం చేసుకోవడం శుభదాయ కమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రంగన అశ్వత్థనారాయణ పేర్కొన్నారు. సోమవారం వారి కుటుంబ సభ్యులు పట్టణంలోని నేసేపేట 193 పోలింగ్ బూత్ కేంద్రంలో తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు. అనంతరం ఎన్నికలు సజావుగా జరగడం పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేస్తూ అక్కడ క్కడ వైసీపీ నాయకులు దాడులు చేయడం హేయమైన చర్య అని తెలిపారు. పోలీసులు కూడా ఓటర్లకు సహాయ సహకారాలు అందించారన్నారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు లేకపోవడం పట్ల ఓటర్లు ఎన్నో ఇక్కట్లకు గురయ్యారన్నారు. అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి ఉంటే చాలా బాగుండేదని తెలిపారు.

సేవా గుణం అలవర్చుకోవాలి ..

శ్రీ సత్య సాయి సేవ సమితి, కన్వీనర్

విశాలాంధ్ర-ధర్మవరం : ప్రతిఒక్కరూ సేవా గుణం అలవర్చుకోవాలని శ్రీ సత్య సాయి సేవ సమితి, కన్వీనర్, నిర్వాహకులు తెలిపారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సహాయకులకు 380 మందికి భోజనపు ప్యాకెట్లను వైద్యులు, నర్సులు చేతులమీదుగా పంపిణీ చేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ పుట్టపర్తి సత్య సాయిబాబా వారి ఆశీస్సులతో, దాతల సహాయ సహకారాలతో, ఆకలిగొన్న వారిని, రోగులకు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. సేవాదాతగా గూడూరు నారాయణస్వామి వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. అదేవిధంగా గర్భిణీలకు భోజనపు ప్యాకెట్లతోపాటు స్వీట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మాధవి మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి వారు చేస్తున్న ఇటువంటి కార్యక్రమాలకు విలువ కట్టలేమని, రోగులు ఎంతో రుణపడి ఉన్నారన్నారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి తరఫున సేవాసమితి వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పెన్షనర్ల పట్ల వ్యవహరించిన తీరు అన్యాయం

విశాలాంధ్ర-ధర్మవరం: నేటి వైసీపీ ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను పట్టించుకోకుండా ఆర్థిక సుడిగుండంలో నెట్టివేసిందని ధర్మవరం తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చలపతి, రాష్ట్ర పెంచరల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దన్న గౌడ్ తెలిపారు. గడిచిన ఐదు సంవత్సరాలలో పెన్షనర్ల సమస్యలను పట్టించుకోవడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం కావడంతో, రాష్ట్రంలోని పెన్షనర్లు ఎన్నో ఇబ్బందులకు, ఇక్కట్లకు గురయ్యారన్నారు. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా11వ పిఆర్సిని చిందరవందర చేసి 27 శాతం ఐఆర్‌కు పిఆర్సిలో 23 శాతానికి తగ్గించి, పెన్షనర్ల ఏజ్ పెన్షన్ 70 సంవత్సరాలు వారికి 10 శాతాన్ని 7 శాతం గా చేయడం, 75 సంవత్సరాల వారికి 15 శాతాన్ని 12 శాతం గా చేయడం దారుణమని తెలిపారు.2018 నుండి పెన్షనర్లకు ఇవ్వాల్సిన కరువు బకాయిలు చెల్లించకుండా దాదాపు ఒక్కొక్కరికి రెండు లక్షల మేర బకాయిలను నిలిపివేయడం తగునా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పెన్షనర్లకు అనారోగ్యం వస్తే ఏ వైద్యశాలలో కూడా సక్రమమైన వైద్యం అందించడం లేదని తెలిపారు. మేము దాచుకున్న డబ్బులు వాడుకొని మాకు ఇవ్వవలసిన బకాయిలు ఇవ్వలేదని,మాకు ఒకటవ తేదీ రావాల్సిన పెన్షన్ ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి రావడం దారుణమన్నారు. కార్యక్రమంలో కోశాధికారి సుధాకర్, కార్యదర్శి నర్సిరెడ్డి, సభ్యులు రామచంద్ర, శ్రీరాములు, రామిరెడ్డి, నరసింహప్ప, వెంకటస్వామి, శివ బాలన్న పాల్గొన్నారు.

18 నుంచి బ్రాహ్మణ అన్నసంతర్పణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఐదు రోజులు పాటు లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో బ్రాహ్మణులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బ్రాహ్మణ సమారాధన కమిటీ తెలిపారు. ఈ ఐదు రోజులకు అన్నదాతలగా మారుతీ బ్రాహ్మణ సేవా సంఘం, వెన్న ముద్దల వేణుగోపాలస్వామి బ్రాహ్మణ యువజన సంఘం, బ్రాహ్మణ కళ్యాణోత్సవ కమిటీ, పట్టణ ఆలయ స్టోర్స్, పట్టణ బ్రాహ్మణుల సహకారంతో నిర్వహి స్తున్నట్లు తెలిపారు. విరాళాలు ఇచ్చువారు కమిటీని సంప్రదించాలని, లేదా లక్ష్మీపతి సెల్ నెంబర్ 9705243924 కు గాని శేష సెల్ నెంబర్ 9440798553కు గాని సంప్రదించాలన్నారు. అదేవిధంగా చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు జరుగు అన్ని రోజులలో కూడా బ్రాహ్మణులం దరూ పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా సార్వత్రిక ఎన్నికల పోలింగ్

- సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక నిఘా
- పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ట్రాన్స్‌కో ఎస్పీ లక్ష్మీ లావణ్య, డీఎస్పీ బాజీ జాన్ సైదా
- సీఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు

విశాలాంధ్ర, గోరంట్ల .. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో భాగంగా గోరంట్ల మండలంలో నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఎలాంటి చెదురు ముదురు సంఘటనలు జరగకుండా ఘర్షణలకు తావివ్వకుండా జిల్లా ఎస్పీ ఎస్ వి మాధవరెడ్డి ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు, పోలింగ్ కేంద్రాలను ట్రాన్స్‌కో ఎస్పీ లక్ష్మీ లావణ్య తో పాటు పెనుకొండ డిఎస్పి బాజీ జాన్ సైదా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు, అదేవిధంగా సిఐ సుబ్బరాయుడు ప్రత్యేక మొబైల్ టీములు ఏర్పాటు చేసి మండలంలోని పోలింగ్ కేంద్రాలను ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టారు, పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు సిబ్బంది ఎలాంటి ఘర్షణలకు తావివ్వకుండా ఓటర్లను మహిళలను, పురుషులను వేరువేరుగా ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టారు, అదేవిధంగా గోరంట్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన (సఖి) మహిళా మోడల్ పోలింగ్ స్టేషన్ లో మహిళలు, వికలాంగులు తమ ఓటును ఆనందంగా వేశారు. ఏఈఆర్‌వోలు, తహసిల్దార్ అక్బల్ భాష, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ వారి సిబ్బందితో ఎన్నికల పోలింగ్ అవసరమైన ఏర్పాట్లను నిర్వహించారు, అలాగే వైద్య సిబ్బంది కూడా పోలింగ్ కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. మండలంలోని కలగేరి, వెంకటరమణ పల్లి, బెల్లాల చెరువు, పాలసముద్రం, చందూరు వాండ్లపల్లి తదితర గ్రామాలలో ఉదయం ఈవీఎంలు మరాయించడంతో పోలింగ్ ప్రక్రియ ఆలస్యంగా జరిగింది, అదేవిధంగా వర్షం సాయంత్రం నాలుగు గంటల నుండి గాలి వానలు కురవడంతో విద్యుత్ కోత వల్ల కూడా పోలింగ్ ప్రక్రియ ఆలస్యంగా కొనసాగింది, దీంతో అధికారులు 6 గంటల లోపు క్యూలైన్లో నిలుచున్న ఓటర్లకు టోకెన్లను పంపిణీ చేసి ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు చర్యలు చేపట్టారు,అయితే ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పులేరు, వెంకటరమణ పల్లి,తదితర పోలింగ్ కేంద్రాల లో రాత్రి 8.30 వరకు కొనసాగింది.

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

విశాలాంధ్ర-పుట్టపర్తి : పుట్టపర్తి నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, టీడీపీ అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం వైసీపీ అభ్యర్థి తన స్వగ్రామమైన నల్ల జింగయ్య గారి పల్లెలో దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తన కుటుంబంతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి ఆమె భర్త వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని చిన్నపల్లి ఉన్నత పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దంపతులు పట్టణంలో తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి దాజిరెడ్డి మధుసూదన్ రెడ్డి తన సొంత గ్రామమైన అమడగూరు మండలం ఏ కొత్తపల్లిలో తమ ఓటు హక్కును కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వినియోగించుకున్నారు.

విశాలాంధ్ర-నల్లమాడ: మండలం లినల్లశింగయ్య గారి పల్లిలి గ్రామంలోని సోమవారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఎన్నికల్లో కుటుంబసభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకుంటున్న పుట్టపర్తి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి దంపతులు ఓటుహక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు.

ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థులు

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నియోజకవర్గనికి తెలుగుదేశం పార్టీ

ఉమ్మడి కూటమి అభ్యర్థి సవిత, వైసీపీ అభ్యర్థి ఉషశ్రీ చరణ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరసింహులు మరియు ఇతర ఇండిపెండెంట్ అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సవిత పెనుకొండ పట్టణంలోని జి ఐ సి కాలనీ నందు151 పోలింగ్ కేంద్రం నందు ఓటు హక్కును వినియోగించుకుని తన అభిమానులతో కలిసి ఓటు వేశానని తెలిపారు. వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఉషా శ్రీ చరణ్ పాలసముద్రం వద్ద తమ ఓటు హక్కును భర్తతో కలిసి వినియోగించుకున్నారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరసింహులు పాలసముద్రం గ్రామం నందు తన ఓటు హక్కును కుటుంబ సభ్యులతో కలిసి వినియోగించుకున్నారు.

ఓటు వేసిన ఎమ్మెల్యే అభ్యర్థులు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి తన ఓటును ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ బూత్ నందు సద్విని యోగం చేసుకోగా, ఎన్‌డిఏ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిలు తమ ఓట్లను సద్వినియోగం చేసుకున్నారు. తమ పోలింగ్ బూత్ కేంద్రాలలో సామాన్య ఓటర్ లాగా నిలబడి ఓటును వేశారు. అక్కడక్కడ చిన్న సంఘటన తప్ప, మిగతా చోట్ల సజావుగా జరగడం పట్ల ఓటర్లు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పోలింగ్ బూత్‌లు పరిశీలించిన అభ్యర్థులు..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పలు పోలింగ్ బూత్‌లను ఎన్డీఏ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధు సూదన్ రెడ్డిలు పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అక్కడ ఓటర్లు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని, తమ ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయ కులు సంధ్యా రాగవ, జనసేన పార్టీ నాయకులు రాజారెడ్డి, అడ్డగిరి శ్యామ్, కుమార్, కోటికి రామంజి, అఖిల్ పాల్గొన్నారు.

సమర్థవంతంగా పనిచేయాలి

-: అనంతపురం కలెక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర అనంతపురం.. అనంతపురం జేఎన్టీయూలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు ఈవీఎంలు చేరేవరకు అధికారులంతా సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. సోమవారం రాత్రి జేఎన్టీయూలో అనంతపురం అర్బన్, సింగనమల, రాప్తాడు, తాడిపత్రి, కళ్యాణదుర్గం, రాయదుర్గం, గుంతకల్లు, ఉరవకొండ నియోజకవర్గాలకు సంబంధించి ఏర్పాటుచేసిన రిసెప్షన్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుంచి అర్ధరాత్రి దాటిన తర్వాత ఈవీఎంలు వస్తాయని, ప్రతిఒక్కరూ సమర్థంగా, గట్టిగా పని చేయాలన్నారు. రిసెప్షన్ కేంద్రాలకు వస్తున్న ఎన్నికల అధికారులకు ఏఎల్ ఎంటిలు సాధారణ, ప్రత్యేక కౌంటర్ల గురించి, టెక్నికల్ విషయాల గురించి కంటిన్యూగా అనౌన్స్ చేయాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులకు టిఏ, డీఏలను వెంటనే అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీటిని బాగా సరఫరా చేసిన ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని, మెడికల్ కిట్లను సరఫరా చేసిన డీఎంహెచ్ఓని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామకృష్ణారెడ్డి, రిటర్నింగ్ అధికారి జి.వెంకటేష్, నోడల్ అధికారులు చౌదరి, ఓబుల్ రెడ్డి, ఈబి.దేవి పాల్గొన్నారు.

విజయం మాదే.. సవితమ్మ ...

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఓటు హక్కును వినియోగించుకున్న తర్వాత విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పెనుకొండ నియోజకవర్గంలో విజయం సాధిస్తుందని మంచి మెజార్టీ వస్తుందని ఐదు మండలాల్లోనూ తెలుగుదేశం పార్టీకి సానుకూల పవనాలు వీచాయని తెలిపారు అలాగే రాష్ట్రవ్యాప్తంగా కూడా తెలుగుదేశం పార్టీ మంచి విజయ అవకాశాలు ఉన్నాయని అన్ని సర్వేలు తెలుగుదేశం వైపు ఉన్నాయని పేర్కొన్నారు. పెనుకొండ నియోజకవర్గం మంచి మెజార్టీతో తనను ఎన్నుకోబోతున్న అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పోటెత్తిన ఓటర్లు..

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నియోజకవర్గంలలో పెనుకొండ, రొద్దం ,సోమందేపల్లి, పరిగి, గోరంట్ల, మండలాలు ఉన్నాయి నియోజకవర్గానికి 2,35,896 మంది ఓటర్లు ఉన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజల బారులు తీరారు. ఎన్నడూ లేనంతగా ఈ ఏడాది పోలింగ్ శాతం భారీగా పెరిగినట్లు అంచనాలు ఉన్నాయి. ఎక్కువ పోలింగ్ శాతం పెరగడం శుభపరిణామం.. ప్రజల్లో ఓటు హక్కుపై మంచి అవగాహన పెరిగిం ది అలాగే వలసలు వెళ్లిన వారు కూడా ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

సాయంత్ర 6 వరకు పోలింగ్..

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల వ్యాప్తంగా 38 పోలింగ్ కేంద్రాలలో ఉదయం 7 గంటల నుండి సాయంకాలం 6 గంటల వరకు ఎన్నికల పోలింగ్ నిర్వహించారు పోలింగ్ జరిగిందని ఎన్నికల అధికారులు తాహసిల్దార్ కళావతి, ఎంపీడీవో సిద్ధారెడ్డి, తెలిపారు 20 కొత్త చెరువులో 20, 26, 27 ,బూతులలో ఓటర్లు క్యూలో ఉన్నందున వారు ఓటు వేసే అంతవరకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. కేసాపురం మరుకుంటపల్లి, నారేపల్లి, కోడప గాని పల్లి, ఈ గ్రామాలలో సమయం ముగిసిన కూడా ఓటర్లు క్యూలో ఉన్నందున ఈ పోలింగ్ కొనసాగుతున్నది. ఎప్పుడూ లేనివిధంగా మహిళలు వృద్ధులు వికలాంగులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు సిబ్బంది కొరత వలన పోలింగ్ నిర్వహణలో ఆలస్యం అయింది ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి, కొత్తచెరువులోని పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు.

చెదురుముదురు సంఘటన మినహా..

విశాలాంధ్ర- నల్లమాడ: సోమవారం చెదురు మధుర సంఘటనలు మినహా మండలంలో పోలింగ్ జరిగింది. మండల వ్యాప్తంగా ఉన్న ఓటర్లు 33, 733 ఓట్లు పురుషులు 16,854 మంది కాగా మహిళలు 16,878 ఉన్నారు మండల వ్యాప్తంగా 39 పోలింగ్ బూతులు ఉన్నాయి ఎమ్మెల్యే సొంత గ్రామంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిని గ్రామంలో రాకుండా అడ్డుకున్నట్లు తెదేపా నాయకులు ఆరోపించారు. చౌటకుంటపల్లిలో టీడీపీ, వైసీపీ నాయకులు ఘర్షణకు దిగడంతో స్పెషల్ పార్ట్ పోలీసులు రంగంలోకి దిగింది. రెడ్డిపల్లి చిన్నపాటి ఘర్షణలు చోటుచేసుకున్నాయి. సాయంత్రం 6 గంటల వరకు 75 శాతం పోలింగ్ నమోదైనట్లు సమాచారం.

హిందూపూర్‌లో 73.32 శాతం పోలింగ్

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం నియోజకవర్గంలో హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు మండలంలో అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు నడుమ సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. నియోజకవర్గంలో 17472 ఓటర్లు ఉండగా, సాయంత్రం 6 గంటలకు గాను 73.32 శాతం నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. పోలింగ్ సమయం ముగిసినప్పటికీ పలుచోట్ల ఓటర్లు ఇంకనూ ఉండడంతో రాత్రి 8 గంటలకు వరకు కొనసాగింది.